<u>పత్రికా ప్రకటన</u>

తేది.10.02.2018.

# గ్యాస్ బండలు దొంగిలించి పోయినట్లు ఫిర్యాదు చేసిన ముగ్గురు నిందితుల అరెస్ట్

***వారి వద్దనుండి సుమారు రూ. 20 వేలు విలువైన 7 ఇండియన్ గ్యాస్ బండలు మరియు రిక్షా స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు ది.10.02.18న మాచవరం పోలీస్‌స్టేషన్ పరిది, ఎస్.ఆర్.ఆర్ మరియు సి.వి.ఆర్ కాలేజ్ సమీపంలో అనుమానాస్పదంగా తచ్చాడుతున్న ముగ్గురు వ్యక్తులను గమనించి అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితులు గ్యాస్ బండలు దొంగిలించినట్లు వెల్లడి కావడంతో వారిని అరెస్ట్ చేసి, రూ.20 వేలు విలువ చేసే గ్యాస్ బండలు మరియు రిక్షా బండిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.

<u>నిందితుల వివరాలు</u>

**1) విజయవాడ జక్కంపూడి గ్రామానికి చెందిన షేక్ భాషా (24), గ్యాస్ డెలివిరా బాయ్‌గా పని**

**2) విజయవాడ సింగ్‌నగర్‌కు చెందిన షేక్ నాగూర్ (20), కూలి పని చేస్తున్నాడు**

**3) విజయవాడ చిట్టినగర్, కొత్తపేటకు చెందిన తిల్లారి దుర్గారావు (25) సేల్స్‌మెన్‌గా పనిచేస్తున్నాడు**

విచారణలో...పై నిందితులలో భాషా మరియు నాగూర్ అన్నదమ్ములు దుర్గారావు వారి స్నేహితుడు, భాషా తాను పని చేస్తున్న గ్యాస్ ఏజన్సిలో తనకు వస్తున్న సంపాదన సరిపోక తనకు ఉన్న ఆర్థిక ఇబ్బందులకు తేలికగా డబ్బులు సంపాదించాలని వీరి ముగ్గురు ముందుగా పథకం ప్రకారం క్రొత్త గవర్నమెంట్ హాస్పటల్ ఎదురుగా ఉన్న నాగార్జునా నగర్‌లో గల గ్యాస్‌గూడాం నుండి ది.05.02.2018వ తేది 8 గ్యాస్ బండలను రిక్షాలో డెలివిరీ నిమిత్తం భాషా తీసుకుని ఉదాయం డెలివరీ చేయడానికి బయలు దేరినాడు విజయనగర్ కాలనీ సాయిమెస్ దగ్గర తన గ్యాస్ బండల లోడు కలిగిని రిక్షాను అక్కడ పెట్టి ఒక నిండు బండను డెలివరీ చేయడానికి విజయనగర్ కాలనీ కొండపైకి వెళ్ళగా, నాగూర్ మరియు దుర్గారావులు ఇద్దరు వీరు ముందుగా వేసిన పథకం ప్రకారం వచ్చి 7 నిండు బండలు కలిగిన రిక్షాతో సహా అక్కడ నుండి తీసుకుని వెళ్ళిపోయినారు. కాసేపటికి భాషా గ్యాస్ బండను డెలివరీ చేసి వచ్చి చూడగా తను పార్క్ చేసిన రిక్షా కనిపించలేదని చూట్టు ప్రక్కలవారిని అడిగి చివరకు ఎవరో గ్యాస్‌బండల రిక్షాను దొంగిలించారని మాచవరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది.

ఈ క్రమంలో షేక్ భాషా ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాచవరం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసు అనుమానితులను విచారించగా వారికి వచ్చిన సమాచారం మేరకు ది.10.02.18న మాచవరం పోలీస్‌స్టేషన్ పరిది, ఎస్.ఆర్.ఆర్ మరియు సి.వి.ఆర్ కాలేజ్ సమీపంలో అనుమానాస్పదంగా తచ్చాడుతున్న ముగ్గురు వ్యక్తులను గుర్తించి అరెస్ట్ చేసి, వారి వద్దనుండి రూ.20 వేలు విలువ చేసే 7 ఇండియన్ గ్యాస్ బండలను మరియు రిక్షాను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--